## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 6: అప్యాయతలు, అనురాగాలు మర్చిపోతున్న ఈ రోజుల్లో స్నేహానికి విలువ నిచ్చి 22 ఏళ్లకు తిరిగి పూర్వ విద్యార్థులు కలుసుకున్న మహోన్నత ఘటన ఆదివారం అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చోటు చేసుకుంది. అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత 2001– 2002 సంవత్సరానికి చెందిన పదో తర గతి పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి స్మృతులు నెమరేసుకున్నారు. ఒకరినొకరు పలుకరించుకుంటూ ఉద్వేగానికి లోనైనారు. పాఠశాల ఆవరణలో తిరుగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు విద్య నేర్పిన గురువులు సుధాకర్‌రెడ్డి, ఉదయ భాస్కర్, దేవయ్య, శ్రీనివాసరావును సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో నున్నా జగదీశ్, సున్నం ప్రసాద్, చల్లా రాంబాబు, చల్లా రమేష్, రజిత, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి దివ్యాంగులకు శిబిరాలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 6: సహాయ ఉపకరణాలు అవసరమైన దివ్యాంగులను ఎంపిక చేసేందుకు ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు శిబిరాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న టేకులపల్లి, ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం, మణుగూరు, పినపాక మండలాల పరిధిలోని వారికి గుండాల ఎంపీడీవో కార్యాలయంలో, 9న అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి,, అన్నపురెడ్డిపల్లి మండలాల వారికి అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో, 10న భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాల వారికి భద్రాచలం ఎంపీడీవో కార్యాలయంలో, 11న కొత్తగూడెం, పాల్వంచ, చుంచుపల్లి, సుజాతనగర్, జూలురుపాడు, చంద్రుగొండ, లక్ష్మీదేవిపల్లి మండలాల వారికిఐడీవోసీ(కలెక్టరేట్)లో శిబిరాలు ఉంటాయని వివరించారు. ఆర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, కృత్రిమ అవయవాలు, చంక కర్రలు అందించనున్నట్లు వివరించారు. వయసుతో పని లేకుండా సహాయ పరికరాల కోసం యూడీఐడీ కార్డు, సదరం, ఆధార్ కార్డు, ఓటరు ఐడీ, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రాల జిరాక్స్‌లతో పాటు రెండు పాస్ ఫొటోలతో రావాలని కోరారు. మరింత సమాచారానికి 6301981960, 8331006010, 8096697365 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

అమరవీరుల చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

చంద్రుగొండ, అక్టోబర్ 6: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గుర్రంగూడెం గ్రామంలో జరిగిన గ్రామశాఖ మహాసభల్లో ఆయన మాట్లాడారు. గుర్రంగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా తూరుపాక శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలన్నారు. సమావేశంలో నాయకులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, పొట్టేటి శ్రీనివాసరెడ్డి, కాకా హనుమంతరావు, కాకా వీరస్వామి పాల్గొన్నారు.

## గోదావరి ఖనిలో కార్మికుల ధర్నా

ధర్నాలో టీబీజీకేఎస్ నాయకులు

రామవరం, అక్టోబర్ 6: సింగరేణి లాబాల్లో కార్మికులకు 33శాతం మాత్రమే బోనస్‌గా ఇవ్వడాన్ని నిరసిస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గోదావరి ఖని చౌరస్తాలో ధర్నా జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణతోపాటు కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు మాట్లాడారు. కొత్తగూడెం రీజియన్ నుంచి గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాసరావు, జాఫర్, మణుగూరు నుంచి నాగెల్లి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, PUTTAGUNTA SITHA MAHALAKSHMI CHANGED MY NAME AS PUTTAGUNTA SITA MAHALAKSHMI, W/o. PUTTAGUNTA RAMESH, R/O. H.NO.20-5-18, CONTRACTORS COLONY BCM ROAD, PALONCHA-507115, BHADRADRI KOTHAGUDEM,TG. KMM

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పాల్వంచ: ఆదర్శనగర్ కాలనీలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, పాల్వంచ: గట్టాయిగూడెంలో రుద్రహోమం, పాల్వంచ రూరల్: పెద్దమ్మగుడిలో అశ్వద్ధ నారాయణ కల్యాణం

అశ్వారావుపేట టౌన్: లలితాదేవి అవతారంలో..

## నాలుగోరోజు దసరా ఉత్సవాలు

జిల్లావ్యాప్తంగా దసరా నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. పాల్వంచ మండలంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు నాలుగో రోజు ఆదివారం కొనసాగాయి. నిత్య పూజల అనంతరం అర్చకులు ఆలయ ఆవరణలో అశ్వద్ధ నారాయణ కల్యాణం (రావి, వేప చెట్టుకు కల్యాణం) నిర్వహించారు. సంతాన సాఫల్యం, ఆయురారోగ్యం కోసం నిర్వహించిన ఈ కల్యాణాన్ని తిలకించేందుకు పాల్వంచ, పరిసర ప్రాంతాల తోపాటు దూరం నుంచి కూడా అనేకమంది భక్తులు వచ్చారు. అమ్మవారు ఆదివారం లలితాత్రిపుర సుందదీదేవిగా దర్శనమిచ్చారు.

- నమస్తే నెట్‌వర్క్

దుమ్ముగూడెం: అన్నపూర్ణగా అమ్మవారు

అన్నపురెడ్డిపల్లి: పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట రూరల్: పూజలు చేస్తున్న భక్తులు

టేకులపల్లి: పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేటలో..

దమ్మపేటలో..

చర్లలో..

పాల్వంచ రూరల్‌లో..

కొత్తగూడెం అర్బన్‌లో..

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, అక్టోబర్ 6: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు పీవో రాహుల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. గిరిజనులు తమ అర్జీలను లిఖితపూర్వకంగా ఇవ్వాలని కోరారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, అక్టోబర్ 6: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలోని అంత రాలయంలో మూలవరులకు అర్చకులు ఆదివారం 108 స్వర్ణ పుష్పాలతో అర్చన చేశారు. ప్రాకార మండపంలో నిత్య కల్యాణం నిర్వహించారు.

## వెంకటేశ్వరరావుకు మెచ్చా పరామర్శ

వెంకటేశ్వరరావును పరామర్శిస్తున్న మెచ్చా

దమ్మపేట, అక్టోబర్ 6: దమ్మపేట మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, అజయ్, గాజుబోయిన ఏసుబాబు, పాకనాటి శ్రీను, యార్ల గడ్డ శ్రీను, నాగరాజు, రాజు ఉన్నారు.

# ఐదో రోజు అట్ల బతుకమ్మ సంబురాలు

అశ్వారావుపేట రూరల్: మామిళ్లవారిగూడెంలో బతుకమ్మ పాటలు పాడుతున్న మహిళలు

అశ్వారావుపేట టౌన్: నాయీబ్రాహ్మణ బజారులో..

దమ్మపేట, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద మహిళలు, చిన్నారులు ఆదివారం ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అందమైన బతుకమ్మలను తీర్చిదిద్ది ఒకచోట చేర్చి వాటి చుట్టూ ఆడిపాడారు. ఈ సందర్భంగా మహిళలు వాయనంగా పిండితో తయారుచేసిన అట్లను ఇచ్చి పుచ్చుకుని అట్ల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

**అశ్వారావుపేట రూరల్‌లో..**

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 6: మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేసి ఆట పాటలతో మహిళలు సందడి చేశారు. తంగేడు, బంతి, తదితర పూలతో బతుకమ్మలను తయారు చేసి మండపాల వద్దకు తీసుకువచ్చి తులసీ చెట్టు వద్ద పూజలు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టు తిరుగుతూ ఆట పాటలతో సందడి చేశారు.కోలాటం వేశారు. చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

**సారపాకలో..**

సారపాక, అక్టోబర్ 6: మండలంలోని సారపాక, ఇరవెండి, బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, లక్ష్మీపురం, మోరంపల్లిబంజర్ గ్రామాల్లో ఐదవరోజు అట్ల బతుకమ్మను మహిళలు నిర్వహించారు. తంగేడు, గునుగు, చామంతి, మందార, గుమ్మడి పూలను పేర్చి బతుకమ్మను తయారుచేశారు. వాయనంగా పిండి తో చేసిన అట్లను పెట్టి మహిళలు బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు.

**అశ్వారావుపేటలో..**

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 6: పట్టణంలోని పాత రామాలయం, మద్దిరావమ్మ వీధి, వడ్డెర బజార్, దొంతికుంట, పేరాయాగూడెం, కాళింగుల బజార్, గుర్రాలచెరువు, నాయిబ్రాహ్మణ బజార్, వేముల నాగేశ్వరావు వీధి, గౌడ బజార్, నందమూరినగర్, ఏఎస్ఆర్ కాలనీలలో బతుమ్మ వేడుకలు నిర్వహించారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని కోదండరామాలయం, బస్టాండ్ సెంటర్ వద్ద బ్రహ్మంగారి వీధి, కోయగూడెం, బోడు గ్రామాల్లో బతుకమ్మ వేడుకల్లో మహిళలు ఆట పాటలతో సంబురాలు నిర్వహించారు.

టేకులపల్లి: కోలాటం వేస్తున్న మహిళలు,

కొత్తగూడెంలో..

దమ్మపేటలో..

## 21, 24 తేదీల్లో పీడీఎస్‌యూ సభలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 6: ఈ నెల 21న ఖమ్మంలో, 24న హైదరాబాద్‌లో జరిగే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవ సభ ప్రచార పోస్టర్‌ను పూర్వ నాయకులు ఆదివారం కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రకృతి ఆశ్రమంలో జరిగిన సమావేశంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాలతో ప్రభావితమైన విద్యార్థులు.. ఉస్మానియా యూనివర్శిటీ వెలుగు తార జార్జిరెడ్డి నాయకత్వంలో పీడీఎస్‌యూను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పటివరకు ఉస్మానియా యూనివర్శిటీకే పరిమితమైన పీడీఎస్‌యూను జార్జిరెడ్డి అమరత్వం తర్వాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తదితరుల నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందని, 1974లో మొదటి రాష్ట్ర మహాసభ జరుపుకుందని చెప్పారు. 50 వసంతాల ఉత్సవ సభకు పూర్వ, ప్రస్తుత నాయకులు, మేధావులు, అభ్యుదయ వాదులు విజయవంతం చేయాలని కోరారు. భత్తుల రాఘవరావు, సత్యనారాయణ, తాళ్లూరి వెంకటేశ్వరరావు, సాంబశివరావు, పురుషోత్తం, సైమన్, డి.వెంకటేశ్వరరావు, సీతారామయ్య, సుగుణారావు, ఉపేందర్‌రావు, కె.ఈశ్వర్, గౌని నాగేశ్వరరావు, రాంబాబు, సైదుబాబు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న పూర్వ నాయకులు

## మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించండి

పాల్వంచ, అక్టోబర్ 6: పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ''కొత్తగూడెం, పాల్వంచను జంట నగరాలుగా చేస్తామంటున్నారు. ఎవరి కోసం జంట నగరాలుగా చేస్తారు..? మీ తీరు చూస్తుంటే.. 'అమ్మకు గాజులు కొనివ్వనివాడు– పిన్నమ్మకు పట్టు చీరె కొనిస్తాన్నట్లుగా ఉంది'' అని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికలు జరపకుండానే మున్సిపల్ కార్పొరేషన్ చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. నాయకులు గందం మల్లికార్జున్ రావు, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, గుగులోత్ వెంకటేష్, టంగు శ్రీను, బత్తుల వాసు, పసుపులేటి రాజేందర్ పాల్గొన్నారు.

## వినాయకపురం కాలనీలో బోనాలు

బోనాలు ఎత్తుకొని వస్తున్న మహిళలు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 6: దేవీ నవరాత్రులు సందర్భంగా ఆదివారం మండలంలోని వినాయకపురం కాలనీకి చెందిన భక్తులు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన మండపం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిలలకగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించారు.

## లాభాల బోనస్‌ను అమలుచేయాలి

ఏరియా జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 6: కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చే రూ. 5వేలు లాభాల బోనస్‌ను ఏలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు అబ్దుల్ నబీ అన్నారు. అదివారం ఏరియా జీఎంకు వినతి పత్రం అందచేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు 10వ తేదీ లోపు ఇవ్వడం లేదన్నారు. దసరా పండుగ సందర్భంగా వేతనాలు పండుగ లోపు చెల్లించాలని కోరారు.

## సీపీఎం శాఖ మహాసభలు

భద్రాచలం/దుమ్ముగూడెం, అక్టోబర్ 6: భద్రాచలంలోని శాంతినగర్, ఎంపీ కాలనీ, ఏఎస్ఆర్ కాలనీలో; దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెంలో ఆదివారం సీపీఎం శాఖ మహాసభలు జరిగాయి. నాయకులు ఎంబీ.నర్సారెడ్డి, నారాయణ, సీతాలక్ష్మి, కారం పుల్లయ్య, పెనుబల్లి సీతమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణి మృతి

ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబీకులు, గ్రామస్తులు

పర్ణశాల, అక్టోబర్ 6: భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో గర్భిణి మృతిచెందింది. పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతగుప్ప గ్రామానికి చెందిన గర్భిణి ఉయిక సమ్మక్క(24)కు ఆదివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో భర్త కృష్ణ, కుటుంబీకులు కలిసి దుమ్ముగూడెం పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. ఆమెను అక్కడి వైద్య సిబ్బంది పరీక్షించారు. నొప్పులు తగ్గాయని సమ్మక్క చెప్పడంతో, మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్య సిబ్బంది సూచించారు. 108 వాహనంలో ఆమెను ఏఎన్ఎం పద్మజారాణి తోడుగా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి కుటుంబీకులు తరలించారు. అక్కడి వైద్యులు వైద్యం చేస్తుండగానే సమ్మక్క మృతి చెందినట్లు ఆమె భర్త, కుటుంబీకులు చెప్పారు. గతంలో ఈమె రెండు కాన్పుల్లో ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది. ఇది మూడో కాన్పు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే సమ్మక్క చనిపోయిందంటూ మృతదేహంతో ఆదివారం రాత్రి ఆ ఆస్పత్రి ఎదుట ప్రధాన రహదారిపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బైఠాయించారు. దుమ్ముగూడెం సీఐ అశోక్ కుమార్ అక్కడకు చేరుకుని వారితో మాట్లాడారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే సమ్మక్క మృతి చెందిందని వారు చెప్పారు. ఆమె ఇద్దరు పిల్లలకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తానని సీఐ హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు.

## ఒంటరితనంతో ఆత్మహత్య

జూలూరుపాడు, అక్టోబర్ 6: ఒంటరితనం భరించలేని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని పాపకొల్లు గ్రామస్తుడైన పావురాల వెంకటేశ్వర్లు(50) కూలీగా పనిచేస్తున్నాడు. ఏడేళ్ల క్రితం ఈయన భార్య మృతిచెందింది. ఈ దంపతులకు సంతానం లేదు. దీంతో వెంకటేశ్వర్లు, తన గ్రామంలోనే సోదరుడి ఇంటి వద్ద ఉంటున్నాడు. 'ఇలా ఒంటరి జీవితంతో ప్రయోజనం ఏముంది..?' అంటూ, తన బంధువుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తుండేవాడు. బంధువుల ఇంటికి వెళ్లి వస్తానంటూ సోదరుడితో శనివారం చెప్పి బయటకు వెళ్లాడు. జూలూరుపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ పాఠశాలలో వాకింగ్‌కు వెళ్లిన స్థానికులకు మృతదేహం కనిపించింది. వారు ఇచ్చిన సమాచారంతో అక్కడకు ఎస్సై రాణాప్రతాప్ వెళ్లి వివరాలు సేకరించారు. వెంకటేశ్వర్లు కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుడి సోదరుడు మహేష్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధుడి ఆత్మహత్య

అశ్వారావుపేట, అక్టోబర్ 6: అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న ఒక వృద్ధుడు చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం... ఏపీలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన రామిశెట్టి నాగేశ్వరరావు (60) హైదరాబాద్‌లో ప్రైవేట్ సెక్యూరిటీగా పని చేస్తున్నాడు. నెల రోజుల క్రితం స్వగ్రా మం జంగారెడ్డిగూడెం వచ్చాడు. అక్కడ నుంచి అశ్వారావుపేట బంధువుల ఇంటికి వచ్చిన నాగేశ్వరరావు ఆనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతూ మనస్థాపంతో ఊట్లపల్లి సమీపంలో చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం వ్యవసాయ పనులకు వెళ్తున్న కూలీలు చెరువులో మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై యయాతి రాజు ఘటనా స్థలానికి చేరుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పండుగలకు ఊరికి వెళ్తే సమాచారం ఇవ్వాలి: ఎస్సై

మాట్లాడుతున్న ఎస్సై సురేశ్

టేకులపల్లి, అక్టోబర్ 6: దసరా, దీపావళి పండుగలకు కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని టేకులపల్లి ఎస్సై పోగుల సురేశ్ అన్నారు. ఆదివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నేరాలు, దొంగతనాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజలు తమకు సమాచార మిచ్చి సహకరించాలన్నారు. 87126820, 87126 82070, డయల్ 100కు సమాచారం ఇస్తే రాత్రుళ్లు ఆ ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు.